కథ

# సబ్ ఠీక్ హోతా హై

జాతశ్రీ

అతనింకా రాలేదు!
చీకటి–చీకటి పనులకు చీటీ యిచ్చేవేళ.
ఎక్కడో విజిల్ ఊదుతో అతనూ, అతని కోసం నిరీక్షస్తూ నేనూ–తప్ప, కాలనీ మొత్తం 'మొద్దునిద్ర' పోతోంది.
పర్యావరణంలోని ప్రశాంతతను భంగపరుస్తూ– కాలనీ చివరి వీధిలో వీధికుక్కలు మొరుగుతున్నాయి. ఒకటో, రెండో కాదు, చాలా కుక్కలు... చాలా సేపటి నుంచి!



వరండాలో పచార్లు చేస్తూ, అప్పుడప్పుడు కరంటు స్తంభం వేపూ, పక్కింటి వేపు చూస్తున్నాను. ఆ సమయంలో- నే రాస్తున్న కథా యితివృత్తం చుట్టూ తిరగాల్సిన నా ఆలోచనలు, తిరుగుతున్నాయి. అతనొస్తే ఇవ్వడానికి చల్లని నీళ్లు తెచ్చి ఉంచాను. ఫ్లాస్క్‌లో టీ కూడా అతని కోసమే!

సెల్‌లో సమయం ఒకటింబావు చూపుతుంది. సాధారణంగా అతనొచ్చే సమయం దాటి అరగంట పైగా అయింది అయినా – కరంటు స్తంభాన్ని లాఠీతో కొట్టడం వల్ల వచ్చే 'టక్..టక్...' శబ్దంగానీ, నిద్ర పోతున్నవాళ్లు ఉలిక్కిపడిలేచి, ఓ సారి యింటి పరిసరాల్ని గమనించుకొనేలా చేసే 'విజిల్' శబ్దంగానీ విన్పించలేదు. పక్కిటి 'లాబ్రెడార్' కూడా మొరగడం లేదు. ఇవన్నీ అతని రాకడకు సూచనలు! అతనింకా రాలేదు!

నిజానికి అతను రానంతలో నాకు జరిగే నష్టం ఏదీ లేదు. మహా అయితే నేనతన్ని ఓ నమూనా పాత్రగా స్వీకరించి, అతని జీవితంలోకి తొంగి చూస్తూ 'రాస్తున్న కథ' ఆగి పోవచ్చు! పోకపోనూ వచ్చు! అయితే సౌష్టవమూ, లోతూ కలిగిన ఒక 'మంచి కథ'గా తెలుసుకునేందుకు గత పక్షం రోజులుగా అనేక ప్రశ్నలతో విసిగిస్తూ- అతని 'అంతరంగాన్ని'చాలా వరకు 'రికార్డ్' చేయగలిగినా, కథ ముగింపు కుత్రిమంగా ఉండకుండా ఉండేందుకు, అతనొస్తే అడగడానికి ఐదారు ప్రశ్నలు రాసి ఉంచుకొన్నాను. కాని ఒక ధైర్యం కూడా ఉంది. నా 'అనుభవ ప్రపంచం' నా కలానికి బలాన్నిస్తుందనే ధైర్యం!

కాని ప్రస్తుతం కథ కాదు సమస్య–మానవీకరణ!

ప్రపంచీకరణ ప్రభావాల్లో, ప్రలోభాల్లో మంచీ చెడులు వదిలేసి, పతనీకరణ వేపు పయనిస్తున్న మన ధోరణులు, ప్రశాంతమైన భద్రజీవన రీతిని కాదని, 'తాత్కాలికానందానుభూతుల ఉద్వేగాల' ఒరవడిలో ఉరక లేస్తున్న మన వైఖరులు, వ్యక్తుల మధ్య వికసించాల్సిన ఆత్మీయతాను రాగాల్ని లాగేసుకుంటున్న వస్తు వ్యామోహాలు, రక్త సంబంధీకులతో కూడా ఆర్థిక లావాదేవీలే ప్రముఖమై- మమతలకు మసిపూస్తున్న మన ఆలోచనా రీతీ... వీటన్నిటినీ – పెద్దల వొరవడి మీద అపరిమిత గౌరవ, నమ్మకాలతో..నిజాయితీ, నిబద్ధతలే అర్హతలుగా సాగే అతని జీవనయానం నా అనుభవ ప్రపంచాన్నీ తలక్రిందులు చేస్తుందనే 'భయంతో' మరిన్ని వివరణల కోసం అతని జాడ లేక పోవడంతో కలిగిన చిరాకు అలా చావనీ... అంతకు మించి మానవీకరణకు మలినం అంటినట్లుగా- అదో రకమైన బాధతో కూడిన భావోద్వేగం!

అతనింకా రాలేదు!

నిద్ర నా కనురెప్పల్ని కౌగలించుకొంటూంది. ఆవలింతలు దవడలపై దౌర్జన్యం చెలాయిస్తున్నాయి. పచార్లు ఆపి, కుర్చీలో వెనక్కివాలి వీధికేసి చూస్తున్నాను. నేను కళ్లు చిట్లించినంత మాత్రాన అతనొ స్తాడా?... ఛ... ఛ... నిజాయితీ, నిబ ద్ధతా అతని సొత్తని నమ్మడం- నా తప్పే! అతనూ మనిషే ! ప్రపంచీకరణ ప్రభావాల్లో కదిలే కీటకమే ! ... ఒకవేళ జ్వరం తిరగ బెట్టిందేమో ! తాగి, ఎక్కడైనా తూలి పడిపోయాడేమో ! ఏమో...??? అతను రానందున, రాకపోవడానికి కారణం తెలీక నా మనసు చిత్తూ, బొత్తూ ఆడుకొంటూంది !

నా కథలోని పాత్రకు నమూనా గానో, నేపథ్యం గానో భావించడం లేదు. గత కొన్ని రోజులుగా అతనితో పెరిగిన పరిచయంతో అతనిలో నే గమనించిన కల్లాకపటంలేని ధోరణి, అమాయకత్వం తారాడే చూపులవల్ల (పొరబడ్డానని ఇప్పుడనిపిస్తోంది) ఏర్పడిన ఆత్మీయతో లేక గత ముప్ప య్యేళ్ల సాహితీ సాంగత్యం వల్ల, నాలో స్థిరపడిన భావనలో... అతనేమనుకొంటున్నాడో గాని, నేనయితే – మానవ సంబంధాలు మైల పడి పోకూడదనే కోరుకుంటున్నాను. ఎవరి సామాజిక స్థాయి ఏదైనా, విద్య, ఆర్థిక స్థితి ఏమైనా, ప్రాంతం, భాష, ఆహార్యం వేరయినా.. అతనూ, నేను ముందుగా మనుషులం ! రక్తమాంసాల్లో ఏ బేధమూ లేని వాళ్లం – అనే స్పృహ నా అంతరంగంలో పది లంగా ఉంది.

మమతానురాగాల, మానవతా విలువల్ని సమాధి చేస్తూ, సంక్షోభంలో క్షోభిస్తున్న వర్తమాన సమాజాన్ని రచయితగా ఒకింత హెచ్చరిస్తున్న నేను వ్యక్తిగా మరోలా.. ఎలా?...

తెలుగు కథా సాహిత్యంలో కాసింత ఆసక్తీ, అభినవేశమూ ఉన్న నేను సాధారణంగా రాత్రివేళలో నాగదిలో చేరి, నామదిలో తారాడే సంఘటనలకో, ఘర్షణలకో అక్షర రూపం యిస్తూనో, లేక- మార్గ నిర్దేశం చేసిన సాహిత్య దీపధారుల్ని చదువుతూనో రెండు మూడు గంటలు గడిస్తే తప్ప కునుకురాదు.

కాని కోడళ్లొచ్చి యింటిలో సందడి తెచ్చాక. నే కోరుకునే వాతావరణం కొదువై పొయింది,. ప్రైవసీక రువయింది. అంతా సద్దుమణిగాక గాని, చదువుకో, రాతకో అనువుగా ఉండ టంలేదు. దాంతో బలవంతంగా సమయాల్ని మార్చుకున్నాను. త్వరగా పడుకొని, ఓ నిద్రతీసి, అందరూ నిద్రపోతున్న వేళలో చేచి, నాబల్లముందు, నాకు నచ్చిన రీతిలో కొన్ని గంటలు ...బావుంది.

అయినా ప్రతిరోజూ చదవడానికో పుస్తకం, రాయడానికి అనుగుణమైన మానసిక స్థితి ఎలా సాధ్యం? నేను పెద్ద దమ్మున్న రచయితనూ కాను. ఉద్వేగంతో ఉరకలేసే యువకుణ్ణీ కాను. చిన్న కథ రాయడానికి ఘోరంగా వేదన పడిన సందర్భాలు నాగతాన కోకొల్లలు !

సమయాన నిద్ర కుపక్రమించినా ఫలితం లేక, వరండాలో పచార్లు చేస్తూ, ఏవో ఆలోచనల్లోకి జారిపోవడం, అవి కథారచనకు ఉపకరించేవనిపిస్తే చిత్తుగా రాసుకోవడం- అలా...పరిసరాల్ని కూడా మరచి నేను బాహ్యాంతర్గత ప్రపంచాల మధ్య లోలకమైన ఒకనొక సందర్భంలో... సమారుగా ఓ పక్షం రోజుల క్రితం-



## పాపం ఇలియానా...

ఇటీవల ఇలియానా హాట్ హాట్ న్యూస్ అయిపోయింది. షూటింగ్‌ల నుంచి తప్పించుకొని కొన్ని రోజులు సరదాగా గడపాలని నిర్ణయించుకొని రహస్యంగా తాను వెళ్లదలచుకొన్న చోటికి గప్‌చుప్‌గా వెళ్లిపోయింది ఇలియానా. ఆమె ఏంచేస్తోందో అని డేగ కళ్లతో పరిశీలించేవారికి ఇలియానా మాయమవడం ఆశ్చర్యాన్ని రేకిత్తించింది. ఆమె ఎక్కడికెళ్లిందో ఏమాత్రం బోధపడలేదు. దానితో తమకు తోచిన విధంగా వెబ్‌సైట్ ద్వారా ఓ పుకారు పుట్టించారు. అదేమిటంటే ఇలియానా 'ఆత్మహత్యాయత్నానికి' పాల్పడిందని రాశారు. ఈ పుకారుతో కంగారు పడిన ఆమె మేనేజర్... 'ఇలియానా క్షేమంగానే వుందని, హాలీడేస్‌ను సంతోషంగా గడపడానికి గోవా వెళ్లిం దని'ఓ సుదీర్ఘ వివరణ ఇచ్చాడు. దానితో పాటే మరో వార్త కూడా చెప్పాడు. త్వరలో ప్రారంభం కానున్న విఎన్ ఆదిత్య సినిమాలో నితిన్ సరసన నటించడానికి ఇలియానా అంగీకరించిందని ఈ మేరకు అధికారికంగా త్వరలో ప్రకటన కూడా నిర్మాతలు విడుదల చేయనున్నారని చెప్పాడు.

''టక్...టక్...టక్...''

-భయపడ్డాను. శరీరం గగర్పాటుకు లోన యింది. భయంగానే తలెత్తి గేటుకేసి చూశాను.

గేటు దాపున చీకటిలో- మరీ చీకటిగా రూపెత్తిన ఆకారం ! మానవాకారమే !

''ఎవ్రూ... ఏయ్... ఎవర్నువ్ ?'' ఉలిక్కపడి, వణుకుతున్న స్వరంతో నేననీ, అనకముందే...

''జీ షాబ్...గూర్ఖాని..పానీ...పానీ హోనా షాబ్..'' అన్నాడు.

నా గుండెలు కుదుటపడ్డాయి. తేలికయిన స్వరంతో '' ఓయ్,...నువ్వటోయ్.. మరి చెప్పవేం? మంచి నీళ్లా..'' అంటూ వరండాలో లైటూ వేసి, ''రా...కూచో..'' అంటూ లోనుంచి నీళ్ల జగ్గూ, గ్లాసూ తెచ్చి అందించాను.

తన కుడి చేతిలోని లాఠీని పక్కనుంచి, నమస్తే అన్నట్టుగా చేతిని గాలిలో ఆడించి, నీళ్లజగ్గు అందుకొని, ఏకబిగిన తాగేసి,తేన్చి,'' బహుత్ దూపయింది షాబ్'' అన్నాడు. 'స'బదులుగా 'ష' పలకడం వల్ల అతని మాట తీరులో కన్పడే యాసతో నాకు పరిచయమే !

నెలంతా కాలనీని కాపలా కాసి, మొదటి వారంలో ప్రతి యింటిగేటు బయట నిల్చోని ''జీ షాబ్, గూర్ఖాని..'' అంటూ యాచన స్వరంతో, చేయి చాపి అడుగుతూ, ఎంతిచ్చినా మారు మాటాడక, 'నమష్తే..' అంటూ తలొంచుకు వెళ్లి పోయే అతను- ' ఈ చిల్లరపైసల కోసమేనా, తన దేశం వదిలి వచ్చి, తును నిద్రలేని రాత్రులు గడుపుతూ,కాలనీ వాసులకు కమ్మని నిద్ర నిచ్చేది ? అన్పించేది?, కాని ఎప్పుడూ అడిగాను కాను.

''ఎండాకాలం...అందునా కొత్తగూడెం.'' అన్నా ను. ఆంధ్రప్రదేశ్‌లో అత్యధిక ఉష్ణోగ్రత ఇక్కడే నమోదవుతుంది.

''జెరం షాబ్...నీరసంగుంది. అంటూ కూచునే వాడల్లా ఆగి, కూచోడానికి యిబ్బంది కలిగించే మోలలో వేలాడే 'కుకిరి' (వంపు తిరిగిన కత్తి)ని ఎత్తిపట్టుకొని, నెమ్మదిగా వరండా అంచున కూచున్నాడు.

''అన్నం తిన్నావటోయ్?'' అతని మొహం చూస్తే...అలా అడగాలన్పించి, అడిగాను.

''జీ షాబ్.'' అన్నాడు. పొట్టిగా, దృఢంగా కన్పిస్తున్నా, ఆ దృఢత్వం అతని స్వరంలో లేదు. పీలగా ఉంది.

''ఉండు, యిప్పుడే వస్తా...'' అని లోనికెళ్లి ఫ్రిజ్లో ఉన్నా రెండు 'కేక్' ముక్కల్ని తెచ్చి యిస్తుంటే...

''నయ్ షాబ్...నకో...'' అంటూనే అందుకొని, అదోలా చేతిని గాలిలో ఆడించి, ''నమష్తే'' అన్నాడు.

''నీ పేరేమిటోయ్?''

''ధనీరాం షాబ్...కాని అంతా గూర్ఖా' అనే పిలుస్తారు. మీ రొక్కళ్లే నా పేరడిగిన్రు. '' అని, నవ్వులా పెదాలాడించాడు.

''ఇక్కడి కొచ్చి ఎంతకాలమయింది?''

''తెల్వదు షాబ్...మేరా బాపూ కా బాపూ ఆయా... అప్పట్ల షింగరేణి దొరల బంగళాల కాపలా కోసం తీషకొచ్చిన్రట ! తలపై టోపీ సర్దుకొంటూ హిందీ, తెలుగు కలగలిసిన మాటల్లో అదో రకమై యాస ! పూర్తిగా తెలంగాణా యాస కూడా కాదు. దానికి దగ్గరగా ఉంది.

''అప్పట్నుంచి గూర్ఖా పనేనా?''

నవ్వాడతను- చిర్నవ్వు. '' గూర్ఖా-పని గాదు షాబ్...జాతి. కావలి ఉండటం పని.''

''తెల్సు లేవోయ్? ఇంకా ఏమేం పనులు జేస్తరు?''

''ఇంకేం పని..గిదే పని.'' అతని మొహంలోని అమాయకత్వం నన్నాకట్టుకుంది.

''మరి జీతం సరిపోతుందా?''


''బతుకుతున్నం గద షాబ్...ఖానా, కపడా.. బష్.. ఠీక్ హైనా?'' కొంత నిశ్శబ్దం...అతను జగ్‌లో మిగిలిన నీళ్లు తాగేసి. తృప్తిగా నాకేసి చూశాడు.

అకస్మాత్తుగా నాకు గుర్తొచ్చింది. ''ధనీరాం, కిన్నెర స్టీల్స్ వాళ్లు వాచ్‌మెన్ కావాలన్నారు. రేపొకసారి కన్పడు.నేనతనికి పరిచయం చేస్తాను. అక్కడ జీతం బాగానే యిస్తారు. అర్నెల్లాగితే పర్మినెంటూ చేస్తారు.'' అని నేనంటూనే,

ధనీరాం, తల అడ్డంగా ఊపుతూ, ''నయ్ షాబ్.. ఆరికి షదువొచ్చినోళ్లు కావాలంట. 'మాల్' బయ టికి పోతాంటె బుక్కుల రాసుకోవాలంట. నాకు షదువ రాదు షాబ్ !'' అంటూ నొసటి రాతను

## మనమీదేనత్రోయ్...

ప్రతాప్..



గుర్తు చేసుకుంటూ నొసలుపై అడ్డంగా గీసుకొన్నాడు.

''ఇంటింటికీ భిక్షమడుక్కున్నట్టు...యిలా ఎంతకాలం?''

''బతికినంత కాలం షాబ్...నా నసీబ్ ఎట్టుంటె అట్ల నడవాలె. పర్వా నై షాబ్... నా బీబీ దొరల బంగళాల్లో పని జేస్తది. మల్ల నా పెద్దకొడుకు బార్ షాపుల... బాగనే వస్తయి పైసలు... ఫికర్ లే, ... ఐదారేండ్లుండి, మా దేశం పోత. నాపెద్దకొడుక్కి పెళ్లి జెయ్యాల.'' అన్నాడు ధనీరాం.

''అవునూ, మీరు స్వెట్టర్లు అల్లుతారు గదా?''

''అల్లుతం షాబ్... మాల్ ఉండాలె గద...పైషే కైషే?''

నోరు పడిపోయినట్టులా తలాడిస్తూ ఉండిపోయాను. బ్యాంకు-లోన్ దొరుకుతుంది, గాని జామీనిచ్చే పూచీదారు లేనిదే-వాళ్లు యివ్వరు. మన దేశస్థులు కాని వీళ్లకు జామీనిచ్చే పూచీదారుడు దొరకడం కష్టం.

''ఫిర్ మిలింగే..వస్తా షాబ్.'' అంటూ లేచాడతను.

''ఏదైనా అవసరం పడితే రా ధనీరాం.'' ''సానుభూతిగా అన్నాను, గాని ఆ మాటలు నాగుండెల్లోంచి వచ్చినట్టు నాకే అన్పించలేదు.

''ఠీక్ హై షాబ్... బహుత్ బహుత్ షుక్రియా.'' అంటూ ధనీరాం గేటు దాటాడు.

అప్పుడప్పుడు ధనీరాం కన్పిస్తున్నా, అతను 'నమస్తే షాబ్' అంటూ నా యిల్లు దాటిపోవడమే తప్ప, ఎప్పుడూ ఆగేవాడు కాదు. నా పలకరింపుతో ఆగినా, గేటు దాటి లోనికి వచ్చేవాడు కాదు. విధి నిర్వహణలో అతని నిబద్ధత నన్ను అమితంగా ఆకట్టుకుంది.

నేను వరండాలో పచార్లు చేసే సమయం, అతను మా వీధికి వచ్చే సమయం యాదృచ్ఛికంగా ఒకటే కావడంతో, అతని సహకారంతో గూర్ఖాల జీవన పరిస్థితుల్ని రికార్డ్ చేయాలనే నిర్ణయానికి వచ్చి, గత పక్షం రోజులుగా అతన్ని రకరకాలుగా ప్రశ్నిస్తున్నాను.

''షాబ్.. యీ గుండె షించుకుంటే ఆప్ భీ పరేషాన్ అయితర్. ఇయ్యాలేపూ అంతా డాబుషరి యవ్వారమే నడుస్తాంది.'' అంటూ ధనీరాం చెప్పిన విషయాల్ని బట్టి-గూర్ఖాలు చాలాచాలా గడ్డుపరిస్థితుల్లో దయనీయంగా జీవిస్తున్నట్టు అర్థమయింది.

అతడు చెప్పినదాన్ని బట్టి, గత పదేళ్లనుంచి,' ఉపాధి కల్పన'లో 'ఔట్ సోర్సింగ్ విధానం' వచ్చాక సెక్యూరిటీ ఏజన్సీలు ఏర్పడి, నిరుద్యోగ యువతకు శిక్షణ నిచ్చి, అవసరమైన కంపెనీలకూ, కార్పొరేట్ సంస్థలకూ, వ్యక్తులకూ కాంట్రాక్టు పద్ధతిన 'గార్డ్స్'ని సరఫరా చేయడం మొదలయ్యాక, నేపాల్ గూర్ఖాల స్థానంలోకి ఆంధ్రా, తమిళనాడు,కన్నడ, ఒరిస్సా నిరుద్యోగ యువత ప్రవేశించడంతో నిరక్ష్యరాస్యులైన నేపాలీలు సెక్యూరిటీ రంగాన్నీ వదిలేసి, అస్థిర వృత్తుల్లో-అర్థాకలితో భారంగా గడుపుతున్నారు. యువతులు అంగడి సరుకై క్షోభిస్తున్నారు.

ధనీరాం ఇంకా రాలేదు.

కాలనీ చివర వీధిలో విన్పించిన కుక్కల అరుపులు దిశమారి-చుంచుపల్లి పొలాల వేపు నుంచి విన్పిస్తున్నాయి. పక్కింటి 'లాబ్రెడార్' బిల్డింగ్ పైకి చేరి మొరుగుతోంది.

నిద్రలేమితో కళ్ళు మండుతున్నాయి. సన్నని తలపోటు కూడా ఆరంభమయింది.

ధనీరాం- ఈ రోజుకిక రాడని నిర్ధారణకొచ్చాను. రోజురోజుకీ మనిషి ఏమై పోతున్నాడు? ఎందుకిలా అయిపోతున్నాడు? మనిషి మనిషికీ మధ్య సంబంధాలు ఇలా ఎందుకున్నాయి? భావుకుడు, ఉన్నత స్వాప్నికుడు, జీవన సారాన్నీ, మానవ మహోన్నతత్వాన్ని ఔపోసన పట్టిన మనిషి- తన దాకా వచ్చేసరికి అమానవునిగా ప్రవర్తిస్తున్నాడెందుకు? నిబద్ధతలకు నిలువుటద్దంలా ఉండాల్సిన మానవునిలో ఎందుకీ ద్వంద్వ ప్రవృత్తి ! ప్రమాణాలు !!

ధనీరాం కోసం గంటపైగా ఎదురు చూసి నిరాశకులోనైన నేను- అతన్ని అంచనా వేయడంతో పొరబడ్డాను. నిజాయితీ, నిబ్బతలే అతని ఆధిక్యతగా, అర్హతగా భావించిన నా నమ్మకం. నన్నే వెక్కిరించాక...పోనీండి !

కొందరంతే...వ్యాఖ్యానాలకు అందరు. మానవీకరణకు అంటిన మలినంలాటి వారు ! వారిని గురించి ఆలోచించడం అనవసరం !

ఉదయాన్నే నా భార్య తట్టి లేపింది.

రాత్రి నిద్ర సరిగా పట్టలేదు. ధనీరాం మీదుగా సాగిన ఆలోచనలు మానవ సంబంధాలపై నుంచి, పరాయీకరణకేసి మళ్ళీ, అమానవీకరణను అధిగమించే మార్గాలను ఆలోచిస్తూ... స్తూ... మత్తుగా ఉంది.

తల బరువుగా ఉంది. ఒళ్లంతా నొప్పులు.

నేను ఆవలింత తీస్తూ లేస్తూనే- నా భార్య పేపరందిస్తూ,

''రాత్రి కాలనీలో దొంగలు పడ్డారటండీ.'' అంది.

ఉలిక్కిపడ్డాను. మత్తు వదిలింది. ''ఎక్కడ?''

''కాలనీ చివరి వీధిలో, ఆశ్రమంలో నట !''

''అందుకే కాబోలు కుక్కలు విపరీతంగా మొరిగాయి. నాకు అనుమానం కూడా రాలేదు. ఎప్పుడూ యిలా జరగలేదు. అయినా మన గూర్ఖా ఉన్నాడుగా !''

''ఇంకెక్కడి గూర్ఖా...పాపం...''

''ఏం, ఏమయింది? ధనీరాంకేమయింది?''

''దొంగల్నడ్డుకొని ప్రాణాలు పోగొట్టుకున్నాడు.''

''ఆ !''

''పాలబ్బాయి చెప్పాడండీ... ధనీరాం వంటి నిండా కత్తిపోట్లేనట.''

❋



## మమతా ఆశాభంగం..

నటిగా ఇప్పుడిప్పుడే పరిశ్రమలో నిలదొక్కుకుంటున్నా ఇంకా తనను అందరూ సింగర్‌గానే చూస్తున్నారని మమతా మోహన్ దాస్ ఒకింత కినుకుగా అంటోంది. ఫిలింఫేర్ అవార్డులకు సింగర్‌గా ఆమె పేరు రెండోసారి నామినేట్ అయింది. సింగర్‌గా తను అవార్డుకు నామినేట్ అవడం సంతోషంగానే వున్నా నటిగా తనకింకా సరైన గుర్తింపు రాలేదని ఆవేదన వ్యక్తం చేస్తోందామె. ఈసారి బెస్ట్ యాక్ట్రెస్‌గా నామినేట్ అవుతానని ఆశించానని అయితే కాలేదని, దాంతో కొంత తనకు నిరాశనే మిగిల్చిందని ఆమె వాపోతోంది. వచ్చేసా రన్నా బెస్ట్ యాక్ట్రెస్‌కు నామినేట్ అవుతానన్న ఆశాభావం వ్యక్తం చేసింది. ప్రస్తుతం ఈ సుందరి రజనీకాంత్ కుచేలుడు షూటింగ్‌లో బిజిబిజీగా వుంది. బెటర్ లక్ నెక్స్ట్ టైమ్ మమతా!